మరిన్ని వార్తలు
ntnews.com లో చూడగలరు

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
Konala Bhagyalakshmi Reddy, M.A.
President: Telangana Marriage Links.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను

★రెడ్డి:30 Yrs, 5'10", MS, USA, I140, 150K, 20 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★రెడ్డి:29 Yrs, 5'9", B.Tech, సాఫ్ట్‌వేర్, 24 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★కాపు:30 Yrs, 6 Ft, MS, CANADA PR, SWE, 1 Cr, 10 Cr ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★మున్నూరుకాపు:32 Yrs, 6 Ft, MS, USA, SWE, H1B, 110K వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★పద్మశాలి:29 Yrs, 5'8", B.Tech., SWE, 24 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★విశ్వబ్రాహ్మణ్:31 Yrs, 5'10", MBA, HR Manager, 15 L P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★మాల:29 Yrs, 5'9", M.Com., గవర్నమెంట్ జాబ్, 50,000/- P/M గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★మాదిగ:32 Yrs, 5'10", B.Tech, సాఫ్ట్‌వేర్, 25 Lakhs P/A, గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★CASTE NO BAR: 31 Yrs, 5'6", B.Tech, సైన్స్ ఎడిటర్, 80,000/- PM గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★2వ పెళ్ళి–మాదిగ: 37 Yrs, 5'9", MBBS, MD, Doctor, 12 Lakhs P/A గల వరుడికి Any వధువు కావలెను. 9248064777

వరుడు కావలెను

★రెడ్డి:28 Yrs, 5'4", B.Tech, సాఫ్ట్‌వేర్, 25 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999

★రెడ్డి:24 Yrs, 5'4", B.Tech, 6 Cr. ప్రాపర్టీ గల వధువుకి India/US వరుడు కావలెను. 9248064777

★కాపు:25 Yrs, 5'4", B.Tech, సాఫ్ట్‌వేర్, 6 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

★మున్నూరుకాపు:28 Yrs, 5'5", MS, USA, SWE, H1B, 170K P/A వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

★విశ్వబ్రాహ్మణ్:29 Yrs, 5'4", Diploma, IT Analyst, 10 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★పద్మశాలి:32 Yrs, 5'4", MBA Web Designer, 40,000/- PM గల వధువుకి USA వరుడు కావలెను. 9701960229

★మాల:27 Yrs, 5'5", B.Tech, సాఫ్ట్‌వేర్, 7 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

★మాదిగ:31 Yrs, 5'3", MS, Australia, SWE, 80K P/A గల వధువుకి US/Australia వరుడు కావలెను. 9248064777

★CASTE NO BAR: 32 Yrs, 5'1", B.E, సాఫ్ట్‌వేర్, 15 Laksh P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999

★కమ్మ–II Match: 30 Yrs, 5'3", MS, USA, SWE, H1B, 138K గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

కళ్యాణ వేదికలు

★T.Bhoom Reddy Marriage Bureau for Local, Abroad Matches. Cont: H-13/1, Near Ahobilamutt, D.D.Colony, Hyd. Ph: 040-27425273, 8790123939, 9347225273

★గౌడ వివాహ వేదిక: For all Casts. Contact Personally. Ph: Ashok Goud - 8309610858, Anjaiah Goud - 9985509147

★మైత్రి రెడ్డి Matrimoney: Only for Reddy's. Local/Abroad/ Doctors/ Engineers/ Business Matches చూడబడును. Fast Settlement. Hyd. L.B.Nagar. 8897213126/8019468462

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం)
ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857

నేడు కొమురవెల్లిలో పట్నం వారం

- రేపు పెద్దపట్నం, అగ్నిగుండాలు
- భారీగా తరలివచ్చిన హైదరాబాద్ భక్తులు

చేర్యాల, జనవరి 20 : సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయం భక్తులతో సందడిగా మారింది. ఈ ఆదివారంతో మొదలై 8 ఆదివారాలపాటు ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయి. ఇందుకోసం ఆలయ పాలక మండలి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ ఆదివారం పట్నంవారం నిర్వహిస్తారు. ఈ వేడుక కోసం శనివారమే హైదరాబాద్ ప్రాంత భక్తులు భారీగా తరలివచ్చారు. గదులు దొరక్క కొందరు భక్తులు వచ్చిన వాహనాల్లోనే సేదతీరుతున్నారు. కొందరు ఖాళీ ప్రదేశాల్లో గుడారాలు ఏర్పాటు చేసుకొన్నారు. ఆదివారం స్వామివారిని దర్శించుకున్న అనంతరం మొక్కులు చెల్లించుకుంటారు. తిరిగి సోమవారం పెద్దపట్నం, అగ్నిగుండాల కార్యక్రమాల్లో పాల్గొంటారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ తోటబావి సమీపంలో ఎడమవైపు ఉన్న కాంపౌండ్ వాల్ ప్రదేశంలో వీఐపీ పార్కింగ్, సిద్దిపేట, చేర్యాల, కిష్టంపేట, కొమురవెల్లి కమాన్ నుంచి వచ్చే వాహనదారులు బస్టాండ్ పక్కన పార్కింగ్‌కు ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్, కొండపోచమ్మ టెంపుల్, ఐనాపూర్ నుంచి వచ్చేవారికి కొమురవెల్లి పెట్రోల్ పంపు వెనుక ఖాళీ ప్రదేశంలో పార్కింగ్‌కు అవకాశం కల్పించారు.

9 మంది ఆటోడ్రైవర్ల ఆత్మహత్య!?

- కాంగ్రెస్ సర్కారు నిర్వాకమే?
- సోషల్ మీడియాలో పోస్ట్ వైరల్
- వీళ్ల చావులకు బాధ్యులెవరు?
- ఆత్మస్థైర్యాన్ని నింపని పొన్నం చర్చలు

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 20 (నమస్తే తెలంగాణ): మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల ఉపాధి కోల్పోయామని ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారా? అన్ని వర్గాలను ఆదుకుంటామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వీరి మరణాలకు కారణమైందా? కేవలం 40 రోజుల్లోనే 9 మంది ఆటోడ్రైవర్ల ఉసురు పోసుకొన్నదా? అంటే తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక పోస్ట్ అవుననే సమాధానం ఇస్తున్నది. ఈ పోస్టును రీపోస్ట్ చేస్తున్న నెటిజన్లు.. వీళ్ల చావులకు బాధ్యులు ఎవరు? అని ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. అప్పులు కట్టలేక, ఆర్థిక సమస్యలు ఎదుర్కోలేక మృత్యువాతపడుతున్నారని అంటున్నారు. మరోవైపు చర్చల పేరిట ఆటోడ్రైవర్లు, యూనియన్ నాయకులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముచ్చటిస్తున్నా.. ఆత్మస్థైర్యాన్ని మాత్రం నింపలేకపోయారనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఉచిత బస్సు ప్రయాణం తమ కుటుంబాలను రోడ్డున పడేసిందని ఆటోడ్రైవర్లు నెత్తి, నోరు బాదుకుంటున్నా ప్రభుత్వం ఏ మాత్రం స్పందించకపోవటంపై నెటిజన్లు సర్కారుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీరి మరణాలకు కాంగ్రెస్ సర్కారే కారణమని దుమ్మెత్తిపోస్తున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టు ప్రకారం తెలంగాణవ్యాప్తంగా 40 రోజులలో 9 మంది ఆటోడ్రైవర్లు మృత్యువాతపడ్డారు. సైఫాబాద్ పీఎస్ పరిధిలోని మక్తాకు చెందిన హమీద్(29) ఆటోడ్రైవర్ మరణించగా ఈ నెల 18న పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. జనవరి 5న బీఎస్ మక్తాకు చెందిన సతీశ్‌గౌడ్ ఉరేసుకున్నాడు. మెదక్ జిల్లాలోని హవేళిఘణాపూర్ మండలం కూచన్‌పెల్లికి చెందిన నర్సింహాగౌడ్ ఆటో గిరాకీ లేకపోవడంతో, తీసుకున్న అప్పులు తీర్చలేక చనిపోయాడు. స్టేషన్ ఘన్‌పూర్‌లోని మీదికొండకు చెందిన వేముల సత్యనారాయణ గిరాకీ లేదని తీవ్ర మనస్తాపం చెంది ఈ నెల 13న గుండెపోటుతో మరణించాడని ఆటో యూనియన్లు వెల్లడించాయి. ఈ నెల 16న భయ్యాలాల్ నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ అనిల్‌కుమార్ (26) ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఇంట్లోనే ఉరేసుకున్నాడు. 18న ఇల్లందుకు చెందిన అక్బర్(26) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అప్పు చేసి ఆటో కొన్న రాహుల్ అనే ఆటోడ్రైవర్ ఈ నెల 19న బండ్లగూడ జాగీర్‌లో బలవన్మరణానికి పాల్పడ్డాడు. నాగర్‌కర్నూల్ జిల్లా గగ్గలపల్లికి చెందిన ఎస్‌కే గులాం (44) ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనలకు సంబంధించిన ఆధారాలతో వార్తా క్లిప్పింగులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

భరోసా ఇవ్వని మంత్రి మాటలు

హైదరాబాద్ జిల్లా ఇంచార్జీగా కొనసాగుతున్న పొన్నం ప్రభాకర్ రవాణాశాఖ మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల ఆటోడ్రైవర్లకు అండగా ఉంటామని ప్రకటించినా, ఆయన మాటలు, ప్రభుత్వం ఇచ్చిన హామీ ఇప్పటికీ అమల్లోకి రాలేదు. ఆర్థిక ఇబ్బందులు భరించలేక ఆటోడ్రైవర్లు మరణిస్తున్నా చర్చల పేరిట, కమిటీల పేరిట కాలయాపన చేస్తున్నారని నెటిజన్లు ఆరోపిస్తున్నారు.

తిరుమల కొండకు పాదయాత్రగా వెళ్తున్న గండ్ర జ్యోతి

తిరుమలకు గండ్ర జ్యోతి పాదయాత్ర

- భూపాలపల్లిలో ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి రూరల్, జనవరి 20 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు, జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని మంజూర్‌నగర్‌లో వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం పూర్తి అయిన సందర్భంగా మొక్కు తీర్చుకునేందుకు పాదయాత్రగా తిరుమల కొండకు వెళ్తున్నట్టు ఆమె తెలిపారు. ఈ పాదయాత్రను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శనివారం జెండా ఊపి ప్రారంభించారు.

పాస్‌పోర్టు స్కాంలో 12 మంది అరెస్టు

- రాష్ట్రంలో 5 చోట్ల సీఐడీ తనిఖీలు
- వందకుపైగా పాస్‌పోర్టులు జారీ
- సూత్రధారి అబ్దుస్ సత్తార్, 9 మంది ఏజెంట్లు, ఇద్దరు ఎస్సీ అధికారుల అరెస్టు
- 108 పాస్‌పోర్టులు, డిజిటల్ సామగ్రి సీజ్
- సీఐడీ ఏడీజీ శిఖాగోయెల్ వెల్లడి

హైదరాబాద్, జనవరి 20 (నమస్తే తెలంగాణ): పాస్‌పోర్టుల కుంభకోణం కేసులో తెలంగాణ సీఐడీ పోలీసులు 12 మందిని అరెస్టు చేశారు. శ్రీలంక శరణార్థులకు నకిలీ నివాస ధ్రువపత్రాలు, స్టడీ సర్టిఫికెట్లు, ఓటర్ ఐడీ, ఆధార్‌కార్డులు వంటివి సృష్టించి విదేశీ పాస్‌పోర్టులు ఇప్పిస్తున్నట్టు సమాచారం అందుకున్న సీఐడీ విభాగం.. శుక్రవారం హైదరాబాద్, జగిత్యాల, కోరుట్ల, నిజామాబాద్, కరీంనగర్‌లోని వివిధ ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. సోదాల్లో కొన్నేండ్లుగా హైదరాబాద్ నుంచి ఈ దందాను నడిపిస్తున్న ప్రధాన సూత్రధారి అబ్దుస్ సత్తార్ ఉస్మాన్ అల్ జవహరి సహా 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయినవారిలో తొమ్మిది మంది ఏజెంట్లు, ఇద్దరు స్పెషల్ బ్రాంచ్ ఆఫీసర్లు ఉన్నారు. ఈ కేసులో కీలకంగా ఉన్న చెన్నైకి చెందిన పాస్‌పోర్ట్ ఏజెంట్‌ను బెంగళూరులో అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు ఎస్సీ అధికారుల సాయంతో విదేశీ పౌరులకు పాస్‌పోర్టులు ఇప్పిస్తున్నట్టు విచారణలో అబ్దుస్ సత్తార్ అంగీకరించినట్టు సీఐడీ విభాగం ఏడీజీ శిఖాగోయెల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిందితుల నుంచి 108 పాస్‌పోర్టులు, 15 మొబైల్ ఫోన్లు, ఐదు ల్యాప్‌టాప్‌లు, 4 సీపీయూలు, 3 ప్రింటర్లు, 11 పెన్‌డ్రైవ్‌లు, ఒక స్కానర్, మానిటర్, పాస్ పోర్ట్ అప్లికేషన్ పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అందరిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

గ్రాఫిక్ డిజైనింగ్‌లో ఆరితేరిన సత్తార్

ఈ కేసులో ఏ1గా ఉన్న అబ్దుస్ సత్తార్ గ్రాఫిక్ డిజైనింగ్, ప్రింటింగ్ పనుల్లో ఆరితేరాడు. సులువుగా డబ్బు సంపాదించేందుకు 2011 నుంచి ఎస్సెస్సీ, ఇంటర్, డిగ్రీ, జనన ధ్రువీకరణ పత్రాలు నకిలీవి సృష్టించడం ప్రారంభించాడు. ఆ తర్వాత పాస్‌పోర్టు పొందే విధానాన్ని తెలుసుకొని.. చెన్నైలోని ఓ పాస్‌పోర్టు బ్రోకర్‌తో పరిచయం పెంచుకున్నాడు. అతడి ద్వారా శ్రీలంక శరణార్థులు, పౌరులతో పరిచయం పెంచుకొని, విదేశీ పౌరులకు భారతీయ పాస్‌పోర్టుకు అవసరమైన అన్ని పత్రాలను నకిలీవి తయారు చేసేవాడు. తర్వాత ఏజెంట్ల ముఠాతో ఒక్కో పాస్‌పోర్టుకు రూ.75 వేలు వసూలు చేసేవాడు. నకిలీ ధ్రువపత్రాలు తయారుచేసిన తర్వాత వారి పేర్లపై స్లాట్‌లను నమోదు చేసేవాడు. అప్పటికే ఆయా స్పెషల్ బ్రాంచ్ (ఎస్సీ) అధికారులను డబ్బుతో కొనేసిన అబ్దుస్ సత్తార్.. పోలీస్ వెరిఫికేషన్ సులువుగా అయ్యేలా ఓ యంత్రాంగాన్ని సిద్ధం చేసుకున్నాడు. ఇలా ఇప్పటివరకు తన సహచరులతో కలిసి 100కు పైగా పాస్‌పోర్టులను ప్రాసెస్ చేసినట్టు పోలీసులు ప్రాథమిక విచారణలో తేల్చారు. వీటిల్లో 92 పాస్‌పోర్టులు పొందిన వారు విదేశాలకు వెళ్లినట్టు తేలింది. నిందితులను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం న్యాయస్థానంలో హాజరచనున్నారు.

భూమి కబ్జా చేశారని యువకుడి ఆత్మహత్య

- తన చావుకు మాజీ ఎమ్మెల్యే గంప, సర్పంచ్ కారణమని వాట్సాప్‌లో పోస్టు
- ఆరుగురిపై కేసు నమోదు

బాల్‌చంద్రం (ఫైల్)

దోమకొండ, జనవరి 20: తన ప్లాటుతోపాటు వ్యవసాయ భూమిని కొందరు కబ్జా చేయడంతో మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. తన మృతికి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, సర్పంచ్‌తోపాటు మరో ఇద్దరు కారణమని గ్రామ వాట్సాప్ గ్రూప్‌లో పోస్ట్ చేసి, బలవన్మరణానికి పాల్పడ్డాడు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబారిపేట్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. అంబారిపేట్‌కు చెందిన పుట్ట బాల్‌చంద్రం (38)కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొంతకాలం క్రితం బాల్‌చంద్రానికి చెందిన 250 గజాల ప్లాటును గ్రామాభివృద్ధి కోసం ఇవ్వాలని, అందుకు బదులుగా మరో చోట ఇస్తామని సర్పంచ్ సలీం, అతడి సోదరుడు సద్దాం తీసుకున్నారు. మరోచోట ప్లాటు ఇవ్వకుండా మోసం చేయడంతో బాల్‌చంద్రం మనస్తాపానికి గురయ్యాడు. మరోవైపు, ఫరీద్‌పేట్ రోడ్డులో కొత్తకుంట వెనుక గల తన వ్యవసాయ భూమిలోకి వెళ్లకుండా దగ్గరి వారే అడ్డుకుంటున్నారు. దీంతో ఆవేదనకు గురైన బాల్‌చంద్రం.. అప్పటి స్థానిక ఎమ్మెల్యే గంప గోవర్ధన్ దృష్టికి తీసుకెళ్లాడు. ఫలితం లేకపోవడంతో శుక్రవారం రాత్రి గ్రామ శివారులోని ఓ చెట్టుకు ఉరేసుకున్నాడు. అంతకుముందు గ్రామ వాట్సాప్ గ్రూప్‌లో తన ఆవేదనను పోస్టుచేశాడు. తన మృతికి గంప గోవర్ధన్, సర్పంచ్ సలీం, పుట్ట శ్రీనివాస్, పుట్ట బాల్‌నర్సు కారణమని పేర్కొన్నాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు సర్పంచ్, అతడి సోదరుడు సద్దాంతోపాటు దాసరి పెద్దులు, పుట్ట శ్రీనివాస్, పుట్ట బాల్‌నర్సు, పుట్ట రమేశ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు.